

చిమ్నాతండాలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎంపీ కవిత

# ముమ్మరంగా ఇంటింటా ప్రచారం



మహదేవపూర్ : వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ నాయకులు

- పుట్ట మధును గెలిపించాలని వినతి
- సానుకూలంగా స్పందిస్తున్న ప్రజలు
- ఉత్సాహంగా పాల్గొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మహాముత్తారం, నవంబర్17: మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. మండలంలోని పలు గ్రామాల్లో గులాబీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మంథని నియోజక వర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గం రాజేశ్ ఆధ్వర్యంలో మండలంలోని నిమ్మగూడెంలో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బండారి తిరుపతి, పీక మల్లయ్య, కమల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కాటారంలో..**

కాటారం : మండలంలోని గంగారం, ధన్వాడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల ఉపాధ్యక్షుడు టీ రాంచందర్, మహిళా మండల అధికార ప్రతినిధి రజినీ, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య, ఎస్టీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు ఎం సుదర్శన్, నాయకులు రాజబాబు, దుర్గం తిరుపతి, రాజబాపు, శ్రీలక్ష్మీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటు వేయాలి**

కాళేశ్వరం : కారు గుర్తుకు ఓటు వేయాలని కాళేశ్వరం గ్రామ యూత్ అధ్యక్షుడు ఆనంద్ కోరారు. శుక్రవారం కాళేశ్వరంలోని ఎస్టీ కాలనీతో పాటు పలు వార్డుల్లో ప్రచారం చేశారు. పుట్ట మధూకర్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మహేందర్, శేఖర్, రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

**మహదేవపూర్‌లో..**

మహదేవపూర్ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మ్యానిఫెస్టోను ప్రతులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధును గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఏఎంసీ చైర్ పర్సన్ మమతా మనోహర్, ఎంపీటీసీ పద్మా ఓదెలు , సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, ఓడేటి పద్మ, కిష్టయ్య, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కే గీత, మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామయ్య, నాయకులు అన్నారీ ప్రకాశ్, ప్రభాకర్, కూరతోట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పడు

**ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత**

డోర్నకల్, నవంబర్ 17 : సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పరని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. శుక్రవారం ఆమె డోర్నకల్ మండలం బోరింగ్‌తండా, చిమ్నాతండా, పాత దుబ్బతండా, కొత్త దుబ్బ తండాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీ అధికారంలోకి రాగానే కచ్చితంగా నెరవేరుస్తాడని అన్నారు. రూ.400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మీ పథకం పేదింటి మహిళలకు నెలకు రూ.3వేలు, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల కేసీఆర్ బీమా, తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం తదితర పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి రైతులకు 3 గంటల కరెంటు చాలంటున్నాడని, సీఎం కేసీఆర్ మాత్రం తొమ్మిదిన్నరేళ్లుగా రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చారని అన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ లోకల్ అని, మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ, జడ్పీటీసీ కమలా రామనాథం, ఎంపీటీసీ బానోత్ శంకర్‌కోటి, సర్పంచ్‌లు అజ్మీరా లెనిన్‌కుమార్, జామిరీ, రాంబాయి, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు గొర్ల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ బిక్కు లాల్, నాయకులు హుస్సేన్, బాలాజీ, కృష్ణనాయక్, భీముడు, జామ్లా, మల్సూర్, కిషన్, రాములు, మోహన్ పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## కలిసికట్టుగా కష్టపడి పని చేయాలి

**డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

డోర్నకల్, నవంబర్ 17 : బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కలిసి కట్టుగా కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సూచించారు. శుక్రవారం పాత డోర్నకల్ పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ గండి రాము నివాసంలో బీఆర్ఎస్ కార్యకర్తలతోఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 రోజులు కార్యకర్తలు స్థానికంగా ఉండి ఇంటింటికి వెళ్లి పార్టీ మ్యానిఫెస్టో వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో విజయం మనదే అని ధీమా వ్యక్తం చేశారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

కౌన్సిలర్ కాలా మౌనికా జైన్ అత్త నిర్మల భాయ్ (78) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ఎమ్మెల్యే రెడ్యా నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కే కోటిలింగం, కౌన్సిలర్లు సురేందర్ కుమార్ జైన్, జనార్దన్, బీ శరత్ బాబు, కే హేమ చంద్ర శేఖర్, పర్వీన్ సుల్తానా, షేక్ అజీత్‌మియా, రాంభద్రం, రాయల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ వరలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురళీనాయక్ ప్రచారంలో గ్రామస్తుల నిలదీత

గూడూరు, నవంబర్ 17 : మండలంలో గుండెంగ పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్ ప్రచారం చేస్తుండగా చేదు అనుభవం ఎదురైంది. గ్రామ పరిధిలోని గన్యచక్రూ తండాలో ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ రవి సింగ్ రాథోడ్ ప్రచార రథం వద్ద మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై విమర్శలు చేశారు. తండావాసులు వెంటనే స్పందించి అసలు ఐదేళ్లుగా సర్పంచ్‌గా ఉండి మీరేం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హయాంలోనే తమ గ్రామానికి పదేళ్లలోనే రోడ్లు వచ్చాయని, విద్యుత్, రైతుబంధు, సాగునీరు, తాగునీరు సమృద్ధిగా వచ్చాయని, అభివృద్ధి, సంక్షేమ పనులు జరిగాయని నినదించారు.



కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్న తండావాసులు

## గార్లకు చేరిన బీఆర్ఎస్ వీరాభిమాని

గార్ల, నవంబర్ 17 : గార్ల పట్టణానికి బీఆర్ఎస్ వీరాభిమాని తూతిక రమేశ్ శుక్రవారం చేరుకున్నారు. ద్విచక్ర వాహనంపై సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో, సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలు పెట్టుకుని ప్రభుత్వ పథకాలను వాడవాడలో తిరుగుతూ ప్రచారం చేస్తున్నాడు. నవంబర్ 1న భద్రాచలం నుంచి బయల్దేరి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం, ఇల్లెందు మీదుగా గార్లకు చేరుకున్నట్లు తెలిపారు.

## ఎన్నికలకు సహకరించాలి

**డీఎస్పీ వెంకటేశ్వరబాబు**

దంతాలపల్లి, నవంబర్ 17: ప్రశాంత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దముప్పారం, బొడ్లాడ గ్రామాల్లో పారా మిలిటరీ దళాలతో కలిసి కవాతు నిర్వహించారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై రమేశ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచార ఖర్చులను స్క్రూటినీ చేయించాలి

**మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారి అలివేలు**

మహబూబాబాద్, నవంబర్ 17 : అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులను విడుతల వారీగా స్క్రూటినీ చేయించుకోవాలని మహబూబాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అలివేలు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, వారు చేసే ఎన్నికల ప్రచారం ఖర్చులను ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3లలో నిర్దేశించిన సమయాల్లో రిజిస్టర్లను తీసుకుని వచ్చి ఎన్నికల వ్యయ పరిశీలకుల సెల్‌లో స్క్రూటినీ చేయించుకోవాలని వివరించారు. బీఎస్పీకి చెందిన అభ్యర్థి గుగులోతు శేఖర్ నాయక్, ఫేజ్-1గా 18న, ఫేజ్-2లో 22, ఫేజ్-3లో 26న ప్రచార వ్యయాలను చూపించాలన్నారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ ఫేజ్-1,2,3 పై తేదీ సమయాల్లో అలాగే మిగతా అభ్యర్థులు తమ వ్యయాలను చూపించాలన్నారు.

## నగదు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 17: ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును జిల్లాలోని చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. డోర్నకల్ మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందిరానగర్‌కు చెందిన నాగేశ్వరరావు ఖమ్మం నుంచి బైక్‌పై నగదుతో వస్తుండగా చెక్ పోస్టు వద్ద తనిఖీ చేశారు. అతడి వద్ద రూ.6.90లక్షలను సీజ్ చేసినట్లు తెలిపారు. ముల్కలపల్లి గ్రామ శివారులో ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. తాళ్ల సంకీస గ్రామానికి చెందిన బీ శ్రీను వద్ద రూ.64వేలను గుర్తించారు.

**నెల్లికుదురులో..**

నెల్లికుదురు : నెల్లికుదురు క్రాస్ రోడ్డు వద్ద రూ.1.34లక్షలను ఎస్ఎస్‌టీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రూ.52వేలు, ఇనుగుర్తి మండలం చిన్ననాగారానికి చెందిన కుమార్‌రెడ్డి రూ.82వేలు స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఎలాంటి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. డబ్బులను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అలివేలుకు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కిరణ్ కుమార్, శ్రీనివాస్, రెడ్యా పాల్గొన్నారు.

**మద్యం బాటిళ్లు ..**

తొడేళ్లగూడెంలోని ఓ బెల్టు షాపులో నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బీ నాగమ్మ బెల్టు షాపులో మద్యం బాటిళ్లు విక్రయిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.18,800 ఉంటుందని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రామానుజపురంలో వైద్య శిబిరం

దంతాలపల్లి, నవంబర్ 17: మండలంలోని రామానుజపురం గ్రామంలో పెద్దముప్పారం పల్లె దవఖాన ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వాణి ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్ బాధితులకు మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్య రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుమతి, జేపీఎస్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

మహబూబాబాద్/ కురవి/ డోర్నకల్/ చిన్నగూడూరు / గూడూరు/కేసముద్రం, నవంబర్ 17: నాగుల చవితి వేడుకలను జిల్లాలోని ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకొని పుట్టల వద్ద పూజలు చేశారు. పసుపు కుంకుమలతో అలంకరించి పాలుపోసి తరించారు. సాయంత్రం ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. మహబూబాబాద్ పట్టణంలోని మహాగాయత్రి ఆలయంలో మహిళ అధిక సంఖ్యలో తరలివచ్చి పుట్టలో పాలు పోశారు. అనంతరం నాగమయ్య, గాయత్రీమాత ఆలయంలో ప్రధాన అర్చకుడు వంకోజు జలేంద్రాచారి ప్రత్యేక పూజలు చేశారు. కురవి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం, శివాలయం, సీరోలు శివాలయం భక్తులతో కిటకిటలాడింది.



మహబూబాబాద్ : గాయత్రీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



డోర్నకల్ : పుట్టలో పాలు పోసి పూజలు చేస్తున్న భక్తులు